AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
గురువారం 3, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 162 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# ఇక ఢిల్లీకి రాం...
# మీరే గల్లీకి రావాలి

- మేము ఆమోదించాం
- మీరు ఆమోదించండి
- మా రాష్ట్రంలోనే
- గుజరాత్‌లో కాదు
- న్యాయబద్ధం... మోకాలడొద్దు

పేజీ 2లో





బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు.

## ప్రొఫెసర్లపై లాఠీచార్జీ బాధాకరం

- రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ పాలన
- మాజీ మంత్రి హరీశ్‌రావు

పేజీ 2లో



## తక్కువ కాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

- భూముల కాపాడటంలో బీఆర్ఎస్ ఎంతో శ్రమించింది
- రేవంత్‌కు పాలన చేతకావడం లేదు
- ఎమ్మెల్సీ కవిత

పేజీ 2లో




## లక్షల మందితో రజతోత్సవం

- రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- మెదక్, నిజామాబాద్ నేతలకు కేసీఆర్ సూచన

పేజీ 2లో

భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమా వేశానికి హాజరయ్యారు.ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.







## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

- నేటికి వాయిదా వేసిన హైకోర్టు
- ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు

పేజీ 2లో




## తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

ఏప్రిల్ 30 వరకు పెంచుతూ ఆదేశాలు

పేజీ 2లో



## లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

పేజీ 2లో

### మహిళలు ఆర్థికంగా ఎదగడానికే
## వడ్డీ లేని రుణాలు..

గోవిందరావుపేట అక్షిత ప్రతినిధి :

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వ్యాపారం చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం మండలంలోని చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ఫ్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.



# ప్రొఫెసర్లపై లాఠీచార్జీ బాధాకరం

## రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ పాలన

## మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: విద్యావంతులైన ప్రొఫెసర్ల లాఠీచార్జీ చేయడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత నాలుగు రోజుల నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయం శాంతియుతంగా నిరసన చేపట్టిన ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని రేవంత్ రెడ్డి సోకాల్డ్ ప్రజాపాలన తలపిస్తుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ విద్యార్థులు, వారికి మద్దతుగా నిలిచిన ప్రొఫెసర్లపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. పచ్చని అడవిని నాశనం చేయొద్దని శాంతియుతంగా నిరసనకు దిగిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడం సరికాదన్నారు. రేవంత్ సర్కార్ వల్ల ఏ వర్గం ప్రశాంతంగా లేదని విమర్శించారు. మొన్నటి నుంచి మూసీ పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్.. ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ భూముల రక్షణకు అన్ని వర్గాల ప్రజలు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# తక్కువ కాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

## భూముల కాపాడటంలో బీఆర్ఎస్ ఎంతో శ్రమించింది

## రేవంత్‌కు పాలన చేతకావడం లేదు

## ఎమెల్సీ కవిత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్ పాలన ఎవరికి అర్థం కావడం లేదని.. ఇంత తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న సీఎం ఆయనే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు. బుధవారం ఆమె మీడియాలో మాట్లాడుతూ హైదరాబాద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారన్నారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని గుర్తుచేశారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..? ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి అని కవిత సూచించారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో వాస్తవం లేదన్నారు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలని అన్నారు.

# మెదక్ జిల్లా ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ

## ఆ పార్టీ రజతోత్సవ వేడుకలపై సూచనలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్య నేతలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్‌రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# తెలంగాణలో ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

## ఏప్రిల్ 30 వరకు పెంచుతే ఆదేశాలు

హైదరాబాద్,

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీ-ల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటు-లోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

# సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

## నేటికి వాయిదా వేసిన హైకోర్టు

## ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరపున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్దంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# లక్షల మందితో రజతోత్సవం



## రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు

## మెదక్, నిజామాబాద్ నేతలకు కేసీఆర్ సూచన

గజ్వేల్, అక్షిత ప్రతినిధి :



భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు.ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు- చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇక ఢిల్లీకి రాం... మీరే గల్లికి రావాలి



## మేము ఆమోదించాం

## మీరు ఆమోదించండి

## మా రాష్ట్రంలోనే

## గుజరాత్‌లో కాదు

## న్యాయబద్ధం... మోకాలడొద్దు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు- 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు.

# కేంద్రానివి 5 కిలోలు రాష్ట్రానికి ఒక కిలో

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్ర ప్రభుత్వానిది

## 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం

## 5 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రధాని మోడీకి ధన్యవాదాలు

## ఇబ్రహీంపట్నం బిజెపి ఫ్లోర్ లీడర్ ముత్యాల భాస్కర్

ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :



సొమ్ము కేంద్రాలు అయితే సూపర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి ఫ్లోర్ లీడర్ ముత్యాల భాస్కర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గల చౌక ధరల దుకాణాన్ని సందర్శించి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేసే ఆరు కిలోల సమ్మె బియ్యంలో ఐదు కిలోలు కేంద్రాన్ని ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా ఉందన్నారు. ప్రతి ఇంటిలో సన్నబియ్యంతో అన్నం తినాలనేది ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు నౌసుదాసు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వాడల రాఘవేందర్, చెరుకూరి సురేష్, ఆకుల సంతోష్ గోపి,శశి,లడ్డు,మైలారం శివ పోచన్నమాల ,రాజు,శరత్,తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ గ్రామంలో సిపిఐ ఇబ్రహీంపట్నం మండల సమితి సమావేశం





ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :

భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఇబ్రహీంపట్నం మండల సమితి సమావేశం మండల కార్యదర్శి మొలుగు నర్సింహా అధ్యక్షతన రాయపోల్ గ్రామం లోబుధవారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై ప్రసంగిస్తూ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా వున్నప్పుడు పోల్కంపల్లి, నాగనపల్లి,రాయపోల్, ముక్కునూర్ గ్రామాల్లోని ఇండ్లు లేని నిరుపేదలకి ఇప్పుడు రామోజీ ఫిల్మ్ సిటీ కబ్జా లో వున్న సర్వే నెంబర్ 189/1,203 లలో ప్రతి కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించారన్నారు. ఇప్పుడు ఆ భూమి రామోజీ ఫిల్మ్ సిటీ ఆదీనం లో అక్రమ కబ్జాలో ఉందన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు రామోజీ ఫిల్మ్ సిటీ లో లక్ష నాగళ్ళతో ఫిల్మ్ సిటీ ని దున్ని పేద ప్రజలకి పంచుతానన్న కెసిఆర్ మాటలకే పరిమితమయ్యారన్నారు.ఇప్పుడు ప్రజాప్రభుత్వం అని చెప్పు కుంటున్న రేవంత్ సర్కార్ కూడా ఈ భూమిని కబ్జా కోరుల నుండి విముక్తి చేయకుంటే గత పాలకుల కి మీకు తేడా లేదని అన్నారు. రాష్ట్ర సమితి సభ్యులు కావలి నర్సింహా మాట్లాడుతు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే పేద ప్రజలకి ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు లేని పక్షం లో వేలాది మందితో గుడిసెలు వేయించి భూపోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఇట్టి విషయం లో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పేదలకి ఇండ్ల పట్టాలిప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల యాదిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మొలుగు నర్సింహా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివరాల లక్ష్మయ్య,నాయకులు బండనర్సింహా, హనుమండ్లశ్రీహరి, అంజయ్య, సీతయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పేదల నోట్లోకి సన్న బువ్వ...

నంగునూరు, అక్షిత ప్రతినిధి:

పాలమాకుల గ్రామంలో రేషన్ షాప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమన్ని నంగునూరు మండల ఉపఅధ్యక్షులు రంగు అశోక్ గౌడ్, ఆర్ఐ లింగమూర్తి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ అద్యక్షులు దండవేణి రాజేందర్, రాములు, చంద్రం, మహేష్, రవి, రాములు, రాజు, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి ప్రదాత సర్వాయి పాపన్న గౌడ్






## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :

స్ఫూర్తి ప్రదాత సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతిని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలోని గ్రీన్ ఫీల్డ్ లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సామాన్యుడు కూడా సంకల్పం ఉంటే చక్రవర్తి కావచ్చు అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగల్ చక్రవర్తులను ఎదిరించి రుజువు చేశారని ఆయన గుర్తు చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. భావితరాలకు వారి చరిత్రను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇస్తున్న నిజమైన నివాళి అని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలోముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఆర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జై బాపు.జై భీమ్.. జై సంవిధాన్ ఎమ్మెల్యే



## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-

జై బాపు జై భీమ్ జై స దాన్ మండల కోఆర్డినేటర్ జుమీలాల్ నాయక్ రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం నాడు తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావతూ జుమ్మిలాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన ప్రకారం బడుగు బలహీన వర్గాల తో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచారని ఆయన చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఈ దేశంలో రాష్ట్రంలో పేద ప్రజలకు దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని అని చెప్పారు రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు ఆనాడు ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని నేడు ఆ పథకం దేశవ్యాప్తంగా కోట్లాదిమందికి ఉపాధి హామీ కల్పిస్తుందని ఆయన చెప్పారు. భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుంది గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ఆ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నది రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నది అన్నారు దేశ ప్రజలకు సమనహకులు సమాన న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారు అని అన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉన్నది అని అన్నారు. అలాగే దేశంలో ఉన్న ప్రధాని మోడీ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ దళిత గిరిజనులకు తీరని అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు



# యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

## మంచాలలో డాక్యుమెంటేషన్ ఆఫీసు ప్రారంభం




ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :

యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున మంచాల మండల కేంద్రంలో ఆరుట్ల గ్రామానికి చెందిన ఆడెపు బాలరాజు ఏర్పాటు చేసిన మనుశ్రీ డాక్యుమెంటేషన్ ఆఫీసును అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యువత సమయాన్ని వృధా చేయకుండా ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్,ఎన్నిదుల సురేష్, యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, రావుల నాగరాజు, బుడిగల పరమేష్, మాడపాకుల యాదగిరి, ఆడెపు వెంకటేష్, ఆడెపు నర్సింహా, కాసుల జంగయ్య,మాదం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

## గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్

## గౌడ సంక్షేమ సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్

తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :



తిరుమలగిరి పట్టణంలో పూలే – అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి కార్యక్రమాన్ని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్, గౌడ సంక్షేమ సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 16వ శతాబ్దంలోనే బహుజన రాజ్యాధికారం కోసం ఎలాంటి ధన బలం అదేవిధంగా పూర్వ తన కుటుంబ రాజకీయ బలం లేకున్నా నమ్ముకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ మిత్రులు ,నాయకులు కార్యకర్తలతోటే ఒక గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆనాటి ఔరంగాజేబు మీద కొట్లాడి భువనగిరి కోట తో పాటు 26 కోటాలను చేజిక్కించుకొని బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోట మీద కూడా బహుజన జెండాను ఎగరేసిన బహుజన తెలంగాణ చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు అని అన్నారు. అలాగే ఆత్మగౌరవం కోసం శత్రువుల చేత జిక్కి వారి చేత చంపబడటం కంటే తన బల్లెంతో తన గుండెలో పడుచుకొని ఆత్మగౌరవాన్ని చాటి చనిపోయిన వీరునిగా గుర్తించాలని, ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని బహుజనులు అంత ఏకమైతే మళ్లీ రాజ్యాధికారం తెలంగాణలో మన వశం అవుతుందని తెలిపారు . పిడిత ప్రజలకోసం పోరాటం చేసి గోల్కొండ కోట ని ఏలిన సర్వాయి పాపన్న ఆశయ సాధనలో ముందుకు సాగుతాం అని అన్నారు ఈ కార్యక్రమం లో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్, సి పి ఎం పార్టీ నాయకులు కడెం లింగయ్య యాదవ్,కందుకూరి ప్రవీణ్ కుమార్, డాక్టర్ రామచంద్రన్ గౌడ్. డాక్టర్ గిరి గౌడ్, డాక్టర్ సాయి గౌడ్,గిల కత్తుల మల్లయ్య గౌడ్, గిలకత్తుల హనుమంత్ గౌడ్, కారు పోతుల నరేష్ గౌడ్, అనంతుల నరేష్ గౌడ్, కొంపెల్లి వీరమల్లు గౌడ్, పానుగంటి శ్రీను, మురళి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల హత్యపై సీబీఐతో విచారణ జరిపించాలి

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య పై సీబీఐతో విచారణ జరిపించాలని పాస్టర్లు డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నంనియోజకవర్గం క్రిస్టియన్ పాస్టర్స్ ఆధ్వర్యంలో 500 మంది తో శాంతి ర్యాలీ .చేపట్టడం జరిగింది. ప్రవీణ్ పగడాల మరణం సాధారణమైంది కాదని, అది ముమ్మాటికీ హత్యేన న్నారు. ఆయన మరణించి ఇన్ని రోజులు కావొస్తున్న ఇంత వరకు పోస్టుమార్టం రిపోర్టు రాలేద న్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాలక ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవీణ్ ది ప్రమాదమా, లేక హత్య అనేది తేలాల్సి ఉందని, కాని 100 శాతం మంది ఇది హత్యేనని భావిస్తున్నారన్నారు. కొంత కాలం నుంచి ఆయనకు బెదిరింపు కాల్స్ వస్తు న్నాయని చెప్పారని, ప్రవీణ్ పగడాల సిబిఐ విచారణ జరిపించాలని, నిజ నిజాలు బయట పెట్టాలని నియోజకవర్గం క్రిస్టియన్ లు ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నియోజకవర్గం అధ్యక్షులు పాస్టర్ దినకర్,నియోజకవర్గం క్రిస్టియన్ కో ఆర్డినేటర్ చెరుకూరి రాజు కార్యదర్శి దేవకుమార్ ,ప్రకాష్,కరుణాకర్, రవి కుమార్, సంజీవ, అజేయ్ కుమార్ జైరాజ్, , జయకుమార్, సైమన్, పీటర్ రమేష్, పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# భారత జిడిపి వృద్ధి-అతిశయోక్తులు, చేదు నిజాలు

## సంపాదకీయం...

**నరేంద్ర మోడీ అధికారానికి వచ్చిన తరువాత దేశ జిడిపి 2015లో 2.1 లక్షల కోట్ల డాలర్ల నుంచి 2025లో 4.3 లక్షల కోట్ల డాలర్లకు చేరినట్లు. ఇది 105 శాతం పెరుగుదల అని ఐఎంఎఫ్ చెప్పింది. అయితే ప్రపంచంలో ఏ పెద్ద దేశమూ ఇంతటి అభివృద్ధి సాధించలేదని బిజెపి ఐ.టి సెల్ అధినేత అమిత్ మాలవీయ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. జాతీయ, ప్రాంతీయ పత్రికలు కూడా ఈ వార్తకు పెద్ద ఎత్తున ప్రాచుర్యమిచ్చాయి. భజనపరుల సంగతి చెప్పేదేముంది, కీర్తి గీతాలు పాడుతున్నారు. బుర్రకు పని చెప్పకుండా చెవులప్పగించేవారుంటే కాకమ్మ కతలు ఎన్నైనా చెబుతారు. బిజెపి పెద్దలు 2025 నాటికి ఐదు లక్షల కోట్ల డాలర్లకు పెంచుతామని గొప్పలు చెప్పుకున్న అంశం ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాలి. అలా ప్రచారం చేయటమే కదా ఆ పెద్దమనిషి ఉద్యోగం. వాస్తవం ఏమిటి, 2004లో మన్మోహన్ సింగ్ అధికారానికి వచ్చినపుడు జిడిపి 709 బిలియన్ డాలర్లు కాగా 2014 నాటికి అది 2030 బిలియన్లకు పెరిగింది. ఏ ఎలిమెంటరీ స్కూలు విద్యార్థిని అడిగినా యుపిఏ పాలనా కాలంలో పెరుగుదల రేటు 186 శాతమని, 105 కంటే ఎక్కువని చెబుతారు.**

ఎవరన్నా గట్టిగా కాదు అంటే మున్సిపల్ అధికారులు వచ్చి నిబంధనలన్నీ సక్రమంగానే పాటించినా వారి ఇళ్ల గోడల నిర్మాణంలో ఇసుక, సిమెంటు పాళ్లలో తేడా కనిపిస్తోందని, హానికారక రంగులు వేశారంటూ వెంటనే బుల్డోజర్లతో కూల్చివేసే రోజులివి. వ్యంగ్యాన్ని భరించలేక ముంబైలో కునాల్ కమ్రా ప్రదర్శన జరిగిన హాలును ఎలా కూల్చివేశారో చూశాంగా!టీవీ9 నిర్వహించిన సమావేశంలో ప్రధాని చెప్పిన కొన్ని అతిశయోక్తుల గురించి చూద్దాం. "నేడు ప్రపంచ కళ్లన్నీ భారత్ మీదే". 2014 మే 26న ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజు నుంచీ పదాలు మార్పు ఉండవచ్చు తప్ప ఇదే పాట. ఏ ఒక్క అంతర్జాతీయ సమస్యలో అయినా లేదా వివాద పరిష్కారంలోనైనా భారత పాత్రను కోరిన దేశాలు గానీ, మోడీ ప్రమేయంగానీ ఉన్న ఉదంతం ఒక్కటంటే ఒక్కటి ఉందా? కానీ మోడీ చెప్పిందాన్ని మరోవైపు నుంచి చూస్తే నూటికి నూరు పాళ్లూ వాస్తవం.




ఏమిటంటే మన మార్కెట్‌లో తమ వస్తువులను అమ్ముకోవటానికి, తమకు అవసరం లేని వాటిని మనకు అంటగట్టటానికి (ప్రపంచంలో నిషేధించిన అనేక పురుగుమందులు, రసాయనాలు, ఔషధాలు మన దగ్గర పుష్కలంగా దొరుకుతున్నాయి), ఇక్కడి కార్పొరేట్లకు మోడీ సర్కార్ ఇస్తున్న రాయితీల కారణంగా స్టాక్‌మార్కెట్లో పెట్టుబడులు పెట్టి లాభాలు తరలించుకుపోవటానికి మనవైపు చూస్తున్న మాట వాస్తవం."గత పదేళ్లలో జిడిపిని రెట్టింపు చేయటం అంకెలు కాదు, 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ దాటించి నూతన మధ్యతరగతిని సృష్టించాం. వారు కొత్త జీవితాన్ని ప్రారంభించారు, సచేతనంగా ఆర్థికవృద్ధికి తోడ్పడుతున్నారు". ప్రధాని చెప్తున్న ఈ మాటలకు వాస్తవ పరిస్థితికి లంకె కుదరటం లేదు. ఇరవై ఐదు కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి ఎగువకు లాగాం అంటూనే కనీసం ఆహార ధాన్యాలు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్న 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార భద్రతా పథకం కింద గోధుమలు, బియ్యం ఇస్తున్నామని అదే నోటితో చెప్పటం విన్నాం. ప్రపంచ ఆకలి సూచికలో తాజాగా 127లో 105వ దేశంగా ఉన్నాం. ఆకలి లేని (9.9), స్వల్ప (10 నుంచి 19.9), తీవ్రం (20 నుంచి 34.9), ఆందోళనకరం (35 నుంచి 49.9), అత్యంత ఆందోళనకరం (50 పైన) అనే ఐదు తరగతులుగా దేశాలను విభజిస్తే మన దేశం తీవ్ర తరగతిలో అంతకు ముందు గత పదేళ్లుగా కూడా ఉంది. అనూహ్య అద్భుతాలు లేదా నరేంద్ర మోడీకి కొత్తగా దైవిక శక్తులు వస్తే తప్ప దాన్నుంచి సమీప భవిష్యత్‌లో బయటపడే స్థితి దరిదాపుల్లో కూడా లేదు. పదేళ్లలో జిడిపి రెట్టింపు అని గొప్పలు చెప్పుకుంటూ తమ భుజాలను తామే చరుచుకుంటూ శభాష్ అని చెప్పుకుంటున్నారు పాలకులు. ఆ పది సంవత్సరాల్లో 2014 నుంచి 2024 వరకు మన ఆకలి సూచిక స్కోరు 28.2 నుంచి 27.3కు మాత్రమే తగ్గింది. దీనిలో అంత అభివృద్ధి ఎందుకు రాలేదు? అయినా సరే దీనికే పొంగిపోతున్నాం. ఇదే కాలంలో పాకిస్తాన్ స్కోరు 29.6 నుంచి 27.9కి తగ్గింది, మనకంటే మెరుగైన అభివృద్ధి అంటే పాకిస్తాన్ ఏజంట్లని ఎదురు దాడి చేస్తారు. పాక్ ర్యాంకు మన తరువాత 109, ఆకలిని ఎవరు ఎక్కువగా తగ్గించినట్లు? గత పదేళ్లలో చైనా స్కోరు ఐదు కంటే తక్కువే ఉందన్న వాస్తవాన్ని చెబితే నానా యాగీ చేస్తారు.


అన్నం ఉడికిందా లేదా అని చూడటానికి ఒక మెతుకు పట్టుకు చూస్తే చాలు అన్నట్లుగా నరేంద్ర మోడీ అతిశయోక్తుల గురించి చెప్పుకోవటానికి ఈ ఒక్కటి చాలు.ఆర్థిక విస్తరణలో జి7, జి20, బ్రిక్స్ దేశాలన్నింటి కంటే అసాధారణ వృద్ధి సాధించినట్లు వాణిజ్యశాఖ మంత్రి పియూష్ గోయల్ వర్ణించారు. త్వరలో జిడిపిలో భారత్ మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుందని బిజెపి పెద్దలు, వారి సమర్ధకులు నిత్యం ఊదరగొడుతుంటారు. ఇదొక మైండ్ గేమ్. ఆవు చేలో మేస్తుంటే దూడ గట్టున ఉంటుందా? ప్రస్తుతం జపాన్‌ను అధిగమించేందుకు మోడీ చూస్తున్నారని, 2027 తొలి ఆరు నెలల్లోనే 4.9 లక్షల కోట్ల డాలర్లతో జర్మనీని కూడా దాటించేస్తారని ఊదరగొడుతున్నారు. అవన్నీ గిడసబారిన దేశాలుగా మారుతున్నాయి. మనం పోల్చుకోవాల్సింది చైనాతో కదా! మన వృద్ధి రేటు చైనా, అమెరికా, జర్మనీ కంటే ఎక్కువగా ఉందని, గడచిన పదేళ్లలో భారత్ 105 శాతం పెరుగుదల సాధించగా చైనా 76, అమెరికా 66, జర్మనీ 44, ఫ్రాన్సు 38, బ్రిటన్ 28 శాతం పెరుగుదల సాధించిందని ఐఎంఎఫ్ చెప్పింది. లక్ష కోట్ల డాలర్ల మైలు రాయిని దేశం 2007లో దాటింది.తదుపరి 2014లో రెండు లక్షల కోట్లు దాటింది. 2032 నాటికి పది లక్షల కోట్ల డాలర్ల జిడిపి కలిగిన దేశంగా మారుతుందని కొందరు ఆర్థికవేత్తలు జోస్యం చెప్పారు. వారి తర్కం ఏమిటి? 2021లో మూడు లక్షల కోట్లకు విస్తరించింది. కేవలం నాలుగు సంవత్సరాల్లోనే 4.3 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ప్రతి 1.5 సంవత్సరాలకు (18 నెలలకు) ప్రస్తుత వేగంలో ఒక లక్ష కోట్ల డాలర్లు పెరుగుతున్నది. ఇదే కొనసాగితే 2032 నాటికి 10 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుంది.కొంత మందికి అంకెలతో ఆడుకోవటం వెన్నతో పెట్టిన విద్య. అంతా అద్భుతంగా ఉందని చెబుతూనే 2025 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5 శాతం ఉంటుందని సన్నాయి నొక్కులు. రానున్న కొద్ది సంవత్సరాల్లో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నందుకు ఇప్పటి నుంచి సంబరాలు జరుపుకుంటున్నారు కొందరు. చెన్నరు కేంద్రంగా పని చేస్తున్న ఆర్థిక నిపుణుడు డి ముత్తుకృష్ణన్ ఉత్సవాలు జరుపుకోవాల్సినంత ఘనత ఏమి సాధించామని ప్రశ్నించారు. జిడిపిలో ఏ స్థానంలో ఉన్నామన్నది కాదు. తలసరి రాబడిలో ప్రపంచంలో మనం 140వ స్థానంలో ఉన్నామని, మనకంటే 139 దేశాలు ముందున్నాయని గుర్తించాలని చెప్పారు. పర్చేజింగ్ పవర్ పారిటీ (పిపిపి) పద్ధతి జీవన ప్రమాణాలను మెరుగ్గా వెల్లడిస్తుందని కొందరు చెబుతారు.

## కొమురవెల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో సైబర్ జాగ్రూక్త దివాస్ ప్రోగ్రాం



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని తేదీ 02/04/2025 న మధ్యాహ్నం 12:30 గంటల నుండి 01:20 గంటల వరకు కొమురవెల్లి మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో కొమురవెల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో సైబర్ జాగ్రూక్త దివాస్ ప్రోగ్రాంనిర్వహించి. ఇందులో బెట్టింగ్ అప్స్ ఫ్రాడ్స్. ఐపీల్ టికెట్స్ ఫ్రాడ్స్ అండ్.ఇంపెర్సొనేషన్ ఫ్రాడ్స్ గూర్చి మరియు రాబోయే రోజుల్లో విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగి మీయొక్క తల్లిదండ్రుల పేరును,మీకు విద్య నేర్పించిన ఉపాధ్యాయుల పేరును మీ పాఠశాల పేరును నిలబెట్టాలని సూచించారు. ఏవైనా అనివార్య కారణాలవల్ల మీకు మార్కులు తక్కువగా వచ్చిన మరియు ఫెయిల్ అయిన మనోధైర్యంతో ఉండాలని శనికావేశంతో ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. గత కొద్ది రోజుల క్రితం 09 నెలల పాటు స్పేస్ మీద ఉండి వచ్చినటువంటి సునీత విలియమ్స్ మేడమ్ ఆదర్శంగా తీసుకొని కొత్త కొత్త పథకాలకు వ్యూహాలు నిర్మించాలని సూచించారు. మరియు సునీత విలియమ్స్ మేడమ్ తిరిగి వచ్చిన శుభ సందర్భంగా ఆ రోజున విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారము ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ రాసిన విద్యార్థిని విద్యార్థులకు భోజన సౌకర్యాలు ఏర్పరిచినారు. ఇట్టి కార్యక్రమంలో కొమురవెల్లి మండల ఎం ఈ ఓ రమేష్, మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థినిలు మరియు కొమురవెల్లి పోలీస్ సిబ్బంది సుమారు 200 మంది పాల్గొన్నారు.



# పాత జీవోలు... కొత్త నిర్మాణాలు.






## దుండిగల్ రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం.. కబ్జాదారులకు వరం..

### రెవెన్యూ అధికారుల తీరుతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం..

### ఆర్ ఐ వీఆర్ఏల అనుసంధానంలో నిర్మాణాలంటూ విమర్శలు వెలువ..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

అన్ని ఉన్న అల్లుడి నోట్లో ఏదో అన్నట్టుగా ఉంది కొంత మంది అవినీతి అధికారుల పనితీరు,కాంగ్రెస్ ప్రభుత్వం కొంత మంది రెవిన్యూ అధికారుల పనితీరు వలన అప్రతిష్టపాలవుతుంది,పాలనలో ప్రభుత్వం పలు పాత జి.ఓలను రద్దు చేస్తూ నిర్మాణాలు నై అన్నా అవినీతి అధికారులు మాత్రం లేదు సై సై అంటూ కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలకు ఆద్యం పోస్తూన్న ఘటన.. దుండిగల్ మండలంలో వెలుగులోకి వచ్చింది.మేడ్చెల్ జిల్లా కత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల రెవిన్యూ కార్యాలయం పరిధిలోని సర్వే నెంబర్ 120 ప్రభుత్వ స్థలంలో పాత జీవో 58,59 పేరుతో అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి,తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం 58,59 జి.ఓలు ఇక చెల్లవని మార్గదర్శకాలు జారీ చేసిన , అక్రమ నిర్మాణదారులు మాత్రం పాత జి.ఓలను అడ్డం పెట్టుకొని ఇప్పుడు కొత్తగా నిర్మాణాలు చేపడుతూ వ్యాపారం సాగిస్తున్నారు.వీటికి అడ్డుకట్ట వెయ్యవలసిన రెవిన్యూ అధికారులు ఆమ్యామ్య కు అలవాటుపడి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు,ప్రభుత్వ స్థలంలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు ఒక్కో రేటు అధికారులు కుదుర్చుకొని అక్రమ నిర్మాణదరులకు వత్తాసు పలుకుతున్నారు. విధి నిర్వాహణలో నిక్కచ్చిగా ఉంటూ అక్రమదారులను కూల్చివేయ్యాల్సిన రెవిన్యూ అధికారులు అమ్ముడుపోయి చర్యలకు వెనుకాడడంతో దుండిగల్ మండలంలో ప్రభుత్వ స్థలాలు అంగడి ఫలహారాలు అవుతున్నాయి,సర్వే నంబర్ 120/23 దర్గా వెనకాల 50 లక్ష్యల విలువచేసే 200 గజాల స్థలాన్ని అధికార పార్టీ కి చెందిన ద్వితీయ శ్రేణి నాయకుడు చేరబట్టి స్లాబుతో నిర్మాణం చేపడుతున్నారు,వీటిపై అదే కాలనీకి చెందిన పలువురు పదే పదే ఫిర్యాదు చేసినా తహసీల్దార్ పట్టించుకోరు,కాసులకు కక్కుర్తి పడుతున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంబంధంలేనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ భవన్ వెనక ప్రభుత్వ స్థలంలో 58 జీవో పేరుతో అక్రమనిర్మాణాలు సాగిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది,పాత జీవో లను అడ్డంపెట్టుకొని అక్రమనిర్మాణాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అక్రమ నిర్మాణాలపై ఆర్డి ఓ సీరియస్..

గండిమైసమ్మ 120 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పై మల్కాజ్గిరి ఆర్.డి.ఓ శ్యాం ప్రకాష్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులపై సీరియస్ అయినట్లు సమాచారం, అక్రమనిర్మాణదారులపై చర్యలు తీసుకోమని ఆర్డీఓ ఆదేశించడంతో ఉల్లిక్కిపడ్డ అక్రమ నిర్మాణదారులు లంచాలిచ్చిన అధికారుల వద్దకు పరుగులు పెట్టారు, ఎవరైనా అడిగితే పాత జి.ఓ కాపీలు చూపించండి మేము అన్ని సరిగ్గా ఉన్నాయని చెబుతామంటూ అధికారులే సలహాలు ఇస్తున్నట్టు సమాచారం,ఆర్ డి ఓ పర్యటించిన అక్రమ నిర్మాణాలు ఆగటంలేదు. పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాం..



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## పంత్ పై గోయెంకా సీరియస్


### పంజాబ్? చేతిలో ఘోర ఓటమితో చురకలు

అక్షిత ప్రతినిధి :


మంగళవారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో జరిగిన మ్యాచ్?లో పంజాబ్ కింగ్స్? 8 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో ప్రస్తుత సీజన్?లో పంజాబ్ వరుసగా రెండో విజయం నమోదు చేయగా, లఖ్?నవూకు మూడు మ్యాచ్?ల్లో రెండో ఓటమి. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం లఖ్?నవూ కెప్టెన్ రిషభ్? పంత్ ఆ ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గోయెంకా మధ్య సంభాషణ వైరల్‌గా మారింది. ఈ ఇద్దరి మధ్య చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్?గా మారింది. తాజా ఓటమి తర్వాత పంత్? పట్ల సంజీవ్ అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పంత్?ను మైదానంలో అందరిముందే జట్టు ఓటమికి గల కారణాలు అడిగినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోల్లో కనిపిస్తోంది. దీంతో లఖ్?నవూ ప్రదర్శన పట్ల సంజీవ్ సంతృప్తిగా లేరని, అందకే పంత్?ను సీరియస్ మందలించారని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అంతేకాకుండా అతడనికి బాగా తిట్టి ఉంటాడని అభిప్రాయపడుతున్నారు.అయితే జట్టు ఓటమి పట్ల సంజీవ్ ఇలా ప్రవర్తించడం కొత్తేమీ కాదు. గతేడాది సన్?రైజర్స్? హైదరాబాద్?తో లఖ్?నవూ ఓడిన తర్వాత అప్పటి కెప్టెన్ రాహుల్? పట్ల కూడా సంజీవ్ ఇలాగే ప్రవర్తించారు. మైదానంలో అందరిముందే రాహుల్?పై కోపం ప్రదర్శిచారు. అప్పట్లో ఈ వీడియో ఫుల్ వైరల్ అయ్యింది. తాజాగా మరోసారి తమ కెప్టెన్?తో ఇలా సీరియస్?గా మాట్లాడడం వల్ల 'అప్పటి సీన్ రీ క్రియేషన్ చేశారు' అంటు నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు.



# ప్రభ్‌సిమ్రాన్ సింగ్ కు హగ్‌తో ఆకాశానికెత్తిన ప్రీతిజింటా








అక్షిత ప్రతినిధి :

ఐపీఎల్ 2025 లో భాగంగా 13వ మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ మధ్య జరిగింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన లక్నో టీం 172 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ తన తుఫాన్ ఇన్నింగ్స్‌తో లక్నో బౌలర్లపై విధ్వంసం సృష్టించాడు. అతను కేవలం 34 బంతుల్లో 202 స్ట్రైక్ రేట్‌తో 69 పరుగులు చేశాడు. ఈ సమయంలో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఒక ఫోర్ కొట్టడం అందరికీ లగాన్ సినిమాను గుర్తు చేసింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఇన్నింగ్స్ మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇది మాత్రమే కాదు, ఈ ఇన్నింగ్స్‌లో, ప్రభ్‌సిమ్రాన్ లక్నోలో అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ సాధించిన రికార్డును కూడా సృష్టించాడు. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతిజింటా నుంచి ఓ హగ్ కూడా అందుకున్నాడు. దీంతో ఈ ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. పంజాబ్ కింగ్స్ తరపున ఇన్నింగ్స్ ప్రారంభించిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ మొదటి ఓవర్లోనే 1 ఫోర్, 1 సిక్స్ కొట్టడం ద్వారా తన వైఖరి ఏంటో చూపించాడు. ఆ తరువాత ఏమాత్రం ఆగలేదు. సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు. ఈ విధంగా అతను కేవలం 23 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో అతను లక్నో మైదానంలో అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ సాధించిన రికార్డును కూడా సృష్టించాడు. అంతకుముందు ఈ రికార్డు ఎకానా స్టేడియంలో 27 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన సునీల్ నరైన్ పేరిట ఉంది. హాఫ్ సెంచరీ తర్వాత కూడా ప్రభ్‌సిమ్రాన్ ఆగలేదు. కానీ, 11వ ఓవర్‌లో 69 పరుగులు చేసిన తర్వాత దిగ్వేష్ సింగ్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌లో ప్రభ్‌సిమ్రాన్ 3 సిక్సర్లు, 9 ఫోర్లు కొట్టాడు. వాటిలో అచ్చం లగాన్ సినిమాలో లాగా ఒక ఫోర్ ఉండడం గమనార్హం. నిజానికి, 8వ ఓవర్లో అతను రవి బిష్ణోయ్ వేసిన బంతికి ఆఫ్ స్టంప్ వైపు షఫుల్ అయ్యాడు. ఆ తర్వాత బిష్ణోయ్ అదే లైన్‌లో ఫుల్ టాస్ వేశాడు. దానిపై ప్రభ్‌సిమ్రాన్ సులభంగా స్కూప్ షాట్ ఆడి ఫోర్ కొట్టాడు. ఈ షాట్ లగాన్ సినిమా లాగానే ఉంది. వ్యాఖ్యాతలు కూడా దీనిని ప్రస్తావించారు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ తరపున ప్రభ్‌సిమ్రాన్ సింగ్ అతిపెద్ద హీరోగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్ జట్టు విజయాన్ని ఎంతో ఈజీ చేసింది. 172 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కేవలం 98 బంతుల్లోనే ఛేదించింది. అయితే, ఇదంతా ప్రీతి జింటా ఆత్మవిశ్వాసం ఫలితమే. అయితే, జట్టు ఓనర్ ప్రీతి జింటా మాత్రం అతనిపై నమ్మకం వ్యక్తం చేసి వరుసగా 6 సీజన్ల పాటు అతనిని జట్టులో ఉంచింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీ దిగ్గజాలను విడుదల చేసింది. కానీ, ప్రీతి జింటా అతన్ని రూ. 4 కోట్ల ధరకు రిటైన్ చేసుకుంది. నేడు ప్రభ్‌సిమ్రాన్ ఆమె నమ్మకాన్ని నిలబెట్టాడు. దీంతో ప్రీతిజింటా హగ్‌తో విషెస్ తెలిపింది.



# అన్నీ ఉత్త మాటలే..

## పెట్టుబడుల వార్తలు అంతా అబద్ధం.. ప్రకటించిన బీవైడీ హైదరాబాద్‌లో ఈవీ ప్లాంట్ పెట్టే యోచనేదీ లేదు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

చైనాకు చెందిన విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) తయారీ దిగ్గజం బీవైడీ (బిల్డ్ యువర్ డ్రీమ్స్).. తెలంగాణలో కార్ల తయారీ పరిశ్రమ ఏదీ లేదని ప్రకటించింది. హైదరాబాద్‌లో 1.4 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఈవీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు వస్తున్న వార్తలను తోసిపుచ్చింది. ఈ మేరకు టెక్ఇన్ఏషియా.కామ్ చెప్తున్నది. అలాగే తమ వుయ్‌చాట్ అకౌంట్‌లో పోస్ట్ చేసిన ఓ అధికారిక ప్రకటనలో ఈ వార్తలన్నీ అబద్ధాలని బీవైడీ సైతం పేర్కొనడం గమనార్హం. కాగా, చైనా ప్రముఖ బిజినెస్ మీడియా సంస్థ యికై గ్లోబల్ మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. దీంతో యికై చైనాలోని అత్యంత ప్రధాన బిజినెస్ మీడియా కావడంతో ఈ అంశాన్ని కొట్టిపారేయలేమని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

### 2020లో కేటీఆర్ చొరవతో..

బీవైడీ ఇప్పటికే మెఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) గ్రూప్‌తో భాగస్వామ్యం కలిగి ఉన్నది. మెఘా కంపెనీకి చెందిన ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సుల తయారీకి బీవైడీ సహకరిస్తున్నది. దీంతో తెలంగాణలో బీవైడీ కార్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు 2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అడుగులు పడ్డాయి. నాటి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో ఏటా 10,000–15,000 ఎలక్ట్రిక్ కార్లను ఉత్పత్తి చేయాలనే ప్రణాళికల్ని బీవైడీ రూపొందించింది. కానీ భారత్–చైనా సరిహద్దుల మధ్య ఏర్పడిన ఉద్రిక్తకర పరిస్థితుల వల్ల కేంద్ర ప్రభుత్వం దేశంలోకి చైనా కంపెనీల రాకపై కఠిన ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో బీవైడీ తెలంగాణకు వచ్చే ప్రతిపాదన అటకెక్కింది. అయితే ఇటీవల భారత్–చైనా మధ్య వ్యాపార సంబంధాలు మెరుగవుతున్న తరుణంలో మళ్లీ బీవైడీ తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నదన్న ప్రచారం జోరందుకున్నది. పైగా మార్కెట్‌లో బీవైడీకి పోటీదారుగా ఉన్న అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా ఏపీలో పెట్టుబడి పెట్టనున్నట్టు వార్తలొస్తున్న నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకున్నది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఒలెక్ట్రా పరిశ్రమకు సమీపంలోని సీతారాంపూర్‌లో 150 ఎకరాలు లేదా షాబాద్ మండలంలోని చందన్‌వల్లి వద్ద 200 ఎకరాల భూమిని బీవైడీ కోసం ఎంపిక చేసినట్టు వార్తలొచ్చాయి. అంతేగాక షాద్‌నగర్ వద్ద ఏర్పాటవుతున్న బ్యాటరీల పరిశ్రమకు సమీపంలోనే బీవైడీకి భూములు కేటాయించే వీలుందని కూడా తెలిసింది. ఈ నేపథ్యంలో ఈ వార్తల్ని బీవైడీ ఖండించినట్టు బయటకు రావడం ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నది.

### బీవైడీ వస్తుంది.. కానీ

బీవైడీ రాష్ట్రానికి వస్తుందని, అయితే ఇప్పుడే దీనికి సంబంధించి అధికారికంగా వెల్లడించే అవకాశం లేదని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలోనే బీవైడీ ఈ వార్తలను ఖండించడంపై మాట్లాడేందుకు వారు నిరాకరిస్తున్నారు.

### పరిశ్రమలు యూటర్న్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి పరిశ్రమలు రాష్ట్రాన్ని వీడుతున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే పలు పరిశ్రమలు రాష్ట్రాన్ని వీడగా.. బీవైడీ కూడా వెనుకడుగు వేస్తున్నదని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## 3.5 లక్షల కోట్ల సంపద ఆవిరి

### టారిఫ్ భయాలతో కుప్పకూలిన సూచీలు

### సెన్సెక్స్ 1,390, నిఫ్టీ 354 పాయింట్ల పతనం

ముంబై, అక్షిత ప్రతినిధి :

నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభరోజు దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలపై తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో సెల్లింగ్ ప్రెషర్ కనిపించింది. ఒక దశలో 1,500 పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్ చివరకు 1,390 పాయింట్లు (1.80 శాతం)కోల్పోయి 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా భారీగా నష్టపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 353.65 పాయింట్లు (1.50 శాతం) పడి 23,165.70 వద్ద నిలిచింది. దీంతో మదపరులు రూ.3.44 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్ఈ కంపెనీల విలువ రూ.3,44,058.44 కోట్లు కరిగిరూ.4,09, 43,588.06 కోట్లకు పడిపోయింది.



# శ్రీసీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే గాంధీని ఆహ్వానించిన కృషి నగర్ బి బ్లాక్ కమిటీసభ్యులు.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

సీతారాముల కల్యాణ మహెూత్సవానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కృషినగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు బుధవారం రోజున ఆయన నివాసంలో కలిసి వారిని ఆహ్వానించారు. మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కు ఆహ్వానం అందించారు. శ్రీ సీతా రాముల కళ్యాణ మహెూత్సవం కి హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆకాక్షించారు. కాలనీలో మొదటి సారిగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు.ఉదయం 6 గం నుండి పూజ కార్యక్రమాలు చేపడుతున్నామని,అలాగే మధ్యాహ్నం 12 గంటలకి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాలనీ వాసులు పిలుపునిచ్చారు.ఆహ్వానించినా వారిలో బి బ్లాక్ సభ్యులు అధ్యక్షులు గున్నాల అనిల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సిద్దన్నగారి యాదవరెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేష్, కోశాధికారి శరత్ కుమార్, మాల కొండయ్య, పవన్ కుమార్, సంతోష్ కుమార్, ఆదినారాయణ, శ్రీనివాసులు, గోపాలకృష్ణ, ఉదయ్, హరి కృష్ణ, కిరణ్ , వికాస్ జి తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న పోరాటాలు మరువలేనివి

## కేజీ కేఎస్ జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ గౌడ్



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా బుధవారం చేర్యాల పాత బస్టాండ్ వద్ద తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం అరుణ్ మాట్లాడుతు ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం కోసం కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టి మొగలు సైన్యంపై తిరగబడి విజయం సాధించి మంచి పాలన పాలనను అందించారని, అందుకే మనమందరం సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పాపన్న గురించి నేటి తరానికి చెప్పడం తో పాటు కష్ట జీవుల తరఫున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కేజి కే ఎస్ చేర్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు అణగోని నర్సింలు, అకుల కనకయ్య, చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్ది రాములు గౌడ్, కేజీ కెఎస్ చేర్యాల పట్టణ గౌరవాధ్యక్షులు అంబాల రాములు గౌడ్, కేజీ కెఎస్ చేర్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, నాయకులు గొట్టిపర్తి రాజు, పచ్చిమడ్ల సత్తయ్య,గుడాల రాజయ్య, అంబటి గోపాల్, గుడాల ఐలయ్య, పోతుగంటి యాదగిరి, బుడిగే సత్తయ్య , నేరెళ్ళ నరేష్,బుడిగె శ్రీనివాస్, బూడిద చేందు,బూడిగే వెంకటేష్, రమేశ్, పొతుగంటి రమేశ్, వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై విద్యార్థులకు అవగాహన

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్ లో బుధవారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ మొలుగూరి గోపయ్య (గోపి ) మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనం మన ఆరోగ్యాన్ని మరచి పోతున్నామన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో అనేక రకాల ప్రాణాంతక జబ్బులు వస్తున్నాయన్నారు. దీంతో నేల సారం పూర్తిగా దెబ్బ తింటున్నదని భవిష్యత్ లో పంటలు పండడం కూడా కష్టమవుతుందన్నారు. కాబట్టి వచ్చే వానాకాలం నుండి వ్యవసాయ భూమి ఉన్న వారు ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయం భూమి లేని వారు ఇళ్లల్లో పెరటి తోటలు సాగు చేయాలన్నారు. సాగులో పలు సహజ సిద్ద పద్ధతులపై వివరించారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. మన నేలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మన ఆచార సంప్రదాయాలు పాటించాలి....

**నడిగూడెం ,అక్షిత న్యూస్:**

మండలంలోని కరివిరాల గ్రామంలో ఆదర్శ పాఠశాల నందు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సాంప్రదాయ బద్దమైన దుస్తులు ధరించి, పాఠశాలకు హాజరైనారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, పిల్లలు అందరూ కలిసి తెలుగు సంవత్సరం పండుగ ఉగాది,ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ పండుగల గొప్పదనాన్ని గురించి పిల్లలకు వివరించారు. ఈ. ఈ కార్య క్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ యం. సాయి ఈశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్య బుద్ధులతోపాటు మన ఆచార సాంప్రదాయాలు తప్పక పాటించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం యస్ ఐ జి. అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు క్రమశిక్షణతో పాటు పండుగల ప్రతీకలు తెలుసుకోవాలని జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాల్గొన్నారు....



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## వేములపల్లి ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండలంలోని అద్దంకి -నార్కట్ పల్లి రహదారి వెంట ఉన్నటువంటి బుగ్గబావిగూడెం, శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాలలో రోడ్డు భద్రత కమిటీతో కలిసి బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించామన్నారు. బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు వెంట ఉన్న గ్రామాల ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనదారులు ప్రజలు ప్రమాదాలను బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలన్నారు.



# ప్రతి పేదవాడికి ఉచిత సన్న బియ్యం



**చేర్యాల(దుల్మిట), అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియాం పథకాన్ని, బుధవారం దూల్మిట్ట మండల్ అధ్యక్షులు కోల సాయిలు గౌడ్, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, జనగాం యూత్ ప్రెసిడెంట్ చేట్కూరి కమలాకర్ యాదవ్, మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం, దూలిమీట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాలా అనిల్ గౌడ్, ధూలీమిట్ట మండల మహిళా అధ్యక్షురాలు చల్ల లత రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ఎన్ ఎస్ యు.ఐ ప్రెసిడెంట్ రితిష్ గౌడ్, దూలిమిట్ట గ్రామ ప్రధాన కార్యదర్శి తుషాలపురం రాజు లతో కలిసి దులిమిట్ట గ్రామ రేషన్ షాపులో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఉచితంగా సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుంద ని తెలిపారు. దూల్మిట్ట మండల్ ఎంపీడీవో వీర రాజు, ఎంపిఓ వెంకటేశం, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మధుసూదన్, గ్రామ కార్యదర్శి సిద్ధేశ్వర్, కాంగ్రెస్ నాయకులు జగన్ రెడ్డి,సుద్దాల నరసింహులు, కనుకరములు, మహేష్ గౌడ్, తదితర నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

## డిఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 2 అక్షిత ప్రతినిధి :**

జల్సాలుగా తిరిగితే, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డిఎస్పి కే.రాజశేఖర్రాజు హెచ్చరించారు. మంగళవారం రాత్రి పది గంటలకు పట్టణంలోని చైతన్యనగర్ బోటింగ్ పార్కు, రైల్వే స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పోలీసులు దాడులు చేసి వాహనాలు తనిఖీ, గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. యువతకు కౌన్సెలింగ్ చేశారు. సుమారు 21 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు మొతిరాం, సోమనర్సయ్య, పిఎన్డి ప్రసాద్, ఎస్ఐలు పాల్గొన్నారు.



# సన్న బియ్యం... పేదలకు వరం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 2 అక్షిత ప్రతినిధి :**

సన్న బియ్యం పేదలకు అందిస్తున్నామంటే పేదల పార్టీ కాంగ్రెస్ యేనని నిరూపించుకుంటున్నామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రజాపంపిణీ వ్యవస్థ కింద సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ లతొ కలసి ప్రారంభించిన అనంతరం బిఎల్ఆర్ నిరుపేదలకు ఆసరాగా, ధనికులతో సమానంగా సన్న బియ్యం అందించాలన్న లక్ష్యంగా ప్రతిష్టాత్మక కార్యక్రమం సిఎం రేవంత్ రెడ్డి చేపట్టారన్నారు. ప్రతిపక్షాలు అసత్య ప్రచారం మానుకోవాలని ఆయన కోరారు. పేద ప్రజలందరికీ సన్న బియ్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ 70 ఏళ్ల నుండి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ కులగణన చేయించి బిసిలకు న్యాయం చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పనులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో 7,000 రేషన్ కార్డులు ఇచ్చామని కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ కాలనీలో ఆరోగ్య ఉప కేంద్రం మరో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ఎండి.జావేద్, ఆర్ఐ టి.రామక్రిష్ణ, సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, గంధం రామకృష్ణ, కొమ్మన నాగలక్ష్మి, ఎండి.జాని క్రికెటర్, మోయిజ్, పాల్గొన్నారు.





# నకిలీ మద్యం దందా గుట్టురట్టు

**- పేరుకే పౌల్ట్రీ ఫామ్ నకిలీ మద్యానికి అడ్డగా మారిన వైనం**

**- చండూరు, కనగల్, నాంపల్లి మండలాల్లో పోలీసుల దాడులు**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

చండూరు, కనగల్, నాంపల్లి: టాస్క్‌ఫోర్స్, ఎస్ఓటీ పోలీసులు చండూరు మండల కేంద్రం లో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న నకిలీ మద్యం దందా గుట్టురట్టు చేశారు.





చండూరు మండల కేంద్రానికి చెందిన ఎర్రజెల్ల రమేష్, కనగల్ మండలం జి. యడవల్లి గ్రామానికి బొమ్మరబోయిన భార్గవ్ పాటు నాంపల్లి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కలిసి ఈ దందా నడిపిస్తున్నట్లు తెలిసింది. మంగళవారం ఏకకాలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేయగా భార్గవ్ ఇంటి వద్ద 20లీటర్లు. రమేష్ ఇంటి వద్ద 60లీటర్ల స్పిరిట్ దొరికినట్లు సమా చారం వారిని విచారించగా చండూరు మండ లం గుండ్రపల్లి శివారులో గుర్రంపోడు మండ లం నాంపల్లి మండలాల కూడలిలో రమేష్ అనే వ్యక్తి కి సంబంధించిన రెండెకరాల వ్యవసాయ క్షేత్రం లో సుమారు 1500 లీటర్ల నకిలీ మద్యం నిల్వ చేసి ఉంచినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవసాయ క్షేత్రం చుట్టూ కంచె, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలిపారు. ఈ దందా నాలుగేళ్లుగా కొనసాగుతుందని, ఈ నకిలీ మద్యం దందాలో చండూరుకు చెందిన వ్యక్తులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పది మంది ఉన్నట్లు సమాచారం.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

www.aakshitha.com

సినిమా
CINEMA


# కొత్త దర్శకుడితో నాగచైతన్య 25వ చిత్రం.!

తండేల్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు అక్కినేని హీరో నాగచైతన్య . చందు మొండేటి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో సాయి పల్లవి కథానాయికగా నటించింది. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన జాలర్లు గుజరాత్‌లో చేపల పట్టడానికి వెళ్లి అక్కడ పాకిస్థాన్ కోస్ట్ గార్డులకు చిక్కుతారు. అయితే వీరిని భారత ప్రభుత్వం ఎలా బయటకు తీసుకువచ్చిందనే కథతో ఈ సినిమా వచ్చింది. ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం దాదాపు రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.అయితే ఈ సినిమా అనంతరం నాగ చైతన్య 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండుతో ఓ మిథికల్ థ్రిల్లర్ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదలుపెట్టిన ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్రం చైతూ కెరీర్‌లో 24వ సినిమాగా తెరకెక్కుతుండగా.. తన 25వ చిత్రం కోసం భారీ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. తెలిసిన దర్శకులను కాకుండా ఈసారి కిషోర్ అనే కొత్త దర్శకుడితో తన 25వ చిత్రం చైతూ చేయబోతున్నాడని టాక్. కిషోర్ చెప్పిన కథ చైతన్యకి బాగా నచ్చడంతో సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.







# విజయ్ చివరి సినిమా ఓటీటీ రైట్స్‌కు రూ. 121కోట్లు!

తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం నే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. ఇందులో విజయ్ ప్రజల నాయకుడిగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఓటీటీ హక్కులకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. విజయ్ చివరి చిత్రం కావడంతో ఈ మూవీ ఓటీటీ హక్కులకు భారీ డిమాండ్ ఉందన్న విషయం తెలిసిందే. దీనికోసం ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ మొత్తాన్ని వెచ్చించినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఈ చిత్రం కోసం ఏకంగా రూ.121 కోట్లు చెల్లించి, 'జన నాయగన్' యొక్క పాన్ ఇండియా ఓటీటీ హక్కులను సొంతం చేసుకున్నట్లు సమాచారం.



# ఆయన సినిమా అనగానే భయపడ్డా!

'చేస్తున్న క్యారెక్టర్‌ని బట్టి ఆయన బిహేవియర్ ఉంటుంది. జోవియల్ క్యారెక్టర్ చేస్తుంటే సెట్‌లో కూడా జోవియల్‌గా ఉంటారు. అదే సీరియస్ క్యారెక్టర్ చేస్తుంటే సెట్‌లోనూ గంభీరంగా ఉంటారు. ఒక్కసారి మేకప్ వేసుకున్న తర్వాత పాత్రగా మారిపోతారు. అలాంటి యాక్టర్‌ని నేను ఇప్పటివరకూ చూడలేదు.' అంటూ బాలకృష్ణను కొనియాడారు నటి సంయుక్త మీనన్. ప్రస్తుతం ఆమె బాలకృష్ణ 'అఖండ-తాండవం' సినిమాలో కీలక భూమిక పోషిస్తున్న విషయం తెలిసిందే. ఆ పాత్ర గురించి, బాలకృష్ణతో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి ఇటీవల ఓ తమిళ ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా మాట్లాడింది సంయుక్త. ఇంకా చెబుతూ 'బాలయ్యసార్ సినిమా అనగానే ముందు భయపడ్డా. ఆయన లెంజండరీ యాక్టర్. ఆయన కెరీర్‌లో సగం కూడా ఉండదు నా వయసు. హ్యాండిల్ చేయగలనా? అని సందేహించా. కానీ లొకేషన్‌లోకి వెళ్లాక, ఆర్టిస్టులను ఆయన ఓన్ చేసుకునే తీరు చూసి ఆశ్చర్యపోయా. తొలి గంటలోనే నా అనుమానాలన్నీ పటాపంచలైపోయాయి. 'నువ్వు మంచి యాక్టర్‌వి.. నీకు ఇది పెద్ద విషయం కాదు..' అంటూ భుజం తట్టేవారు. ఇందులో నా పాత్ర రెగ్యులర్ హీరోయిన్ పాత్రలా ఉండదు. విభిన్నంగా ఉంటుంది. అంతకు మించి చెప్పను.' అన్నారు సంయుక్తా మీనన్.

# అల్లు అర్జున్‌తో త్రివిక్రమ్ పూర్తి పౌరాణిక చిత్రం

తెలుగు సినిమా పౌరాణికంతో మొదలైంది. పౌరాణికంతోనే ఎదిగింది. కానీ.. పోనుపోనూ పౌరాణికాలు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. టాలీవుడ్‌లో వచ్చిన చివరి పౌరాణికం 'శ్రీరామరాజ్యం'. ఆ తర్వాత మళ్లీ పౌరాణిక చిత్రం రాలేదు. అయితే.. త్వరలో ఓ పానిండియా పౌరాణిక చిత్రానికి రంగం సిద్ధం అవుతున్నది. ఈ విషయాన్ని స్వయంగా ఆ చిత్ర నిర్మాతే ప్రకటించారు. ఆ నిర్మాత ఎవరో కాదు.. సితార ఎంటైర్టెన్మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ. ఇక సినిమా వివరాల విషయానికొస్తే.. అల్లు అర్జున్ కథానాయకుడిగా త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఆ సినిమా పౌరాణిక చిత్రమని, అందులో కుమారస్వామిగా బన్నీ నటించనున్నారని, శివపురాణం నేపథ్యంలో సినిమా ఉంటుందని గతంలో వార్తలొచ్చాయి. ఇప్పుడు నాగవంశీ అసలు విషయాన్ని చెప్పేయడంతో బన్నీ, త్రివిక్రమ్‌ల సినిమాపై ఆడియన్స్‌లో ఓ క్లారిటీ వచ్చేసింది. అయితే.. ఇందులో బన్నీ పోషించే పాత్ర వివరాలను మాత్రం నాగవంశీ రివీల్ చేయలేదు.





# అందరూ తెలుగువాళ్లే..!

నా డ్రీమ్‌టీమ్. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో నటించాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది' అన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. అందరూ తెలుగు ఆర్టిస్టులు నటించిన పూరిపూర్ణమైన తెలుగు సినిమా ఇదని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. కేవలం జాతకాలను మాత్రమే నమ్ముకుండా మనం చేయాల్సిన పని చేయాలనే గొప్ప పాయింట్‌ను ఆవిష్కరించే చిత్రమిదని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ అన్నారు.

# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

## చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

## లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,**

వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

# పదవీ విరమణ సహజం

## కూరెళ్ళ మహేష్ కుమార్




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ కూరెళ్ళ మహేష్ కుమార్ అన్నారు. హెచ్ డబ్ల్యూ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పి. వెంకటయ్య పదవీ విరమణను పురస్కరించుకొని శాలువా, దండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గొరిల్లా మహేష్ కుమార్, గ్యార సతీష్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ కాలేజీలకు జూన్ 1 వరకు సెలవులు

**సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు: బోర్డు**

**హైదరాబాద్, అక్షిత న్యూస్,**

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుంచి ప్రారంభమై జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలు ఈ షెడ్యూల్‌ను కచ్చితంగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు వేసవి సెలవులను స్వీయ అధ్యయనం, నైపుణ్యాల అభివృద్ధి, ఇతర ప్రయోజనకరమైన కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించింది. జూన్ 2నుంచి తరగతులు మళ్లీ ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అలాగే, సెలవుల సమయంలో అనధికారికంగా తరగతులను నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# గొప్ప వ్యక్తిని కోల్పోయాం






## పారదర్శకంగా ప్రవీణ్ కేసును ఛేధించాలి క్రైస్తవ ఐక్య సంఘాల ర్యాలీ






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మహోన్నత వ్యక్తిత్వం ప్రవీణ్ పగడాలది. మతం కాదు... మనిషిని మనిషిగా చూడాలన్నది అతని అభిమతం. క్రైస్తవ్యం మతం కాదు... చక్కటి మార్గం అంటూ అతని ఉపదేశాలు. సామాజిక స్పృహ కల్గిన గొప్ప విలక్షణ శీలి. పేదోళ్ల పెన్నిధి. రెండు సాఫ్ట్వేర్ కంపెనీలు కల్గి ఆర్థికంగా స్థితిమంతుడుగా ఉన్నప్పటికి సామాన్య జీవన విధానం అతని సొంతం. అనాథలైన పిల్లలను అక్కున చేర్చుకొని తమ ఇంట్లోనే సకల సదుపాయాలతో ఉన్నతమైన జీవితాలను ప్రసాదించిన ... అతని జీవితం ఎందరికో ఆదర్శప్రాయం. అతని మరణం ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ లోకాన్ని తట్టి లేపింది. విభిన్న సంఘాలు, అభిప్రాయ భేదాలున్నప్పటికి అందరిని ఏకం చేసింది. ప్రవీణ్ పగడాల మరణం పలు అనుమానాలకు తావిస్తుంది. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్, మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న అన్ని పాస్టర్ల ఫెలోషిప్ల కమిటీలు, సంఘ పెద్దలు, క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో కూడుకొని మిర్యాలగూడ పట్టణంలో ఉన్న ఆర్ సీఎం చర్చి నుండి రాజీవ్ చౌక్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ, కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. వందలాది మంది హాజరై శాంతియుత ప్రదర్శన జరిగింది. ప్రవీణ్ పగుడాల అమర్ రహే అంటూ... నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండు చేశారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ చేసి మరణానికి కారణాలపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు... భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకునే అవకాశం అన్ని మతాలకు కల్పించాలని, క్రైస్తవ విశ్వాసులకు, సంఘ కాపరులకు రక్షణ కల్పించాలని, ఆలయాల నిర్మాణాలకు, ఆలయాల నిర్వహణకు పూర్తిస్థాయిలో సహకరించవలసిందిగా కోరారు. ర్యాలీకి అనుమతి ఇచ్చి సహకరించిన పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు ముండ్లగిరి కాంతయ్య, ప్రధాన కార్యదర్శి చిలుక విద్యాసాగర్, ఉపాధ్యక్షులు పుట్టల రోశయ్య, దైద సైదులు, జాయింట్ సెక్రెటరీలు చెట్టుపల్లి హేంద్రి మోజెస్, కాశీమల్ల చార్లెస్ బెంజమిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రమల దినేష్, సంఘ పెద్దలు కెవన్ విక్టర్, చెట్టిపల్లి సాల్మన్, కోడిరెక్క మట్టయ్య, నజరేతు ప్రేయర్ హౌస్ సంఘ కాపరి, సీనియర్ దైవ జనులు రెవ. డా.కిరణ్ కుమార్ సొపాటి, రెవ.డా.ఎన్ ఎస్ హరిబాబు, శేషయ్య, ఇమ్మానియేల్, విల్సన్, ప్రవీణ్ కుమార్, బెంజమిన్, అరుణ్ కుమార్, మాదాసి రవికుమార్, జియన్ లు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఉత్సవాలు చేద్దాం





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ రెండు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణలో తీసుకోని విజయవంతం చేసేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అందువల్ల సంఘాల ప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాల విజయవంతానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రంగం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ముందుగా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ జయంతిల సందర్భంగా పారిశుధ్యం, డెకరేషన్ ,టెంట్లు,ఇతర ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం ఏర్పాట్లపై వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిల సందర్భంగా రిజిస్టర్డ్ సంఘం నుండి ఒకరికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని, డివిజన్ వారిగా ఉత్సవాలు నిర్వహించాలని, మర్రి గూడ జంక్షన్ కు అంబేద్కర్ జంక్షన్ గా నామకరణం చేయాలని, అంబేద్కర్ విగ్రహానికి బాబు జగ్జీవన్ విగ్రహానికి దండలు వేసేందుకు ఇబ్బంది ఉందని,ఆ సమస్య తొలగించాలని, అంబేద్కర్ కల్చరల్ భవనాన్ని బాగు చేయాలని,ఉత్సవాలకు హాజరయ్యే విద్యార్థులకు ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, టెంట్ వెయ్యాలని, రోడ్డు విస్తరణ సందర్భంగా తొలగించిన జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలను పునరుద్ధరించాలని, జయంతిలతోపాటు, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని కోరారు . అదనపు ఎస్ పి రమేష్, జడ్పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డి సి ఓ పత్యా నాయక్, హాజరయ్యారు.

# సన్న బియ్యంతో సబ్బండవర్గాల్లో సంతోషం

## పిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

**మాడ్గులపల్లి :అక్షిత న్యూస్,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేయడంతో సబ్బండ వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలం కన్నేకల్ గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంటగ్యాస్ సిలిండర్ పై రూ. 500 సబ్సిడీ, రైతు భరోసా, రుణమాఫీ, సన్నధాన్యానికి రూ.500బోనస్ అందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం, 3 ఏప్రిల్ 2025
పేజీలు : 8

## ముగిసిన పది పరీక్షలు



వార్త 8లో

# పారదర్శకంగా... సన్న బియ్యం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని చెప్పారు.



వార్త 2లో



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

వార్త 8లో




## డిప్యూటీ కమిషనర్ వి. ప్రశాంతి ని మర్యాద పూర్వకంగా కలసిన కార్పొరేటర్ హమీద్ పటేల్

వార్త 8లో

## ప్రతిష్టాత్మకంగా. .. సన్న బియ్యం పంపిణీ

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



వార్త 8లో

# సన్న బియ్యం... విప్లవాత్మకం

పేదల సంక్షేమమే ధ్యేయం
వీరన్న పేటలో సన్న బియ్యం పంపిణీ
ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



వార్త 2లో



## మానవ అక్రమ రవాణాపై అవగాహన

వార్త 8లో

# పారదర్శకంగా... సన్న బియ్యం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని చెప్పారు. మండలంలో ఖాళీగా ఉన్న అన్ని చౌక ధర దుకాణాల ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని , కొత్త రేషన్ కార్డులకు మీ -సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డులో పేర్లను సైతం మీ- సేవ కేంద్రాలద్వారా చేర్చుకోవచ్చని చెప్పారు. చనిపోయిన వారి పేర్లను తామె స్వచ్ఛందంగా రతియం కార్డుల నుండి తొలగిస్తామని, పారదర్శకంగా నిర్వహించే ఈ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మేలుకలిగేలా సన్న బియ్యం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, దీనికి అందరూ సహకరించాలని అన్నారు.ఇందుకుగాను రైతులు సన్నదాన్యాన్ని ఎక్కువగా పండించాలని ,సన్న ధాన్యం ఉత్పాదన తక్కువ , నీటి వినియోగం ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాలుకు 2320 /- చెల్లిస్తూ.. 500/- రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని, మధ్యాహ్నం భోజన పథకం ,హాస్టల్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు అన్నింటికి సన్న బియ్యం సరఫరా చేయడంతో పాటు, ఇకపై చౌక ధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున రైతులు సన్న ధాన్యం పండించాలని కోరారు.దర్తి ఆబా యోజన కింద గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, తిరుమలగిరి సాగర్లోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,ఈబిసి, ఓబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 వరకు పొడగించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆదాయ,కుల ధ్రువపత్రాలకు దరఖాస్తులు వస్తే 48 గంటల్లో ఇవ్వాలని తహసిల్దారును ఆదేశించారు . స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చారిత్రక కార్యక్రమాన్ని అన్నారు. 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ వాటిని ఎవరు తినటం లేదని ,అవన్నీ రీసైక్లింగ్ అవుతున్నాయని, అలాంటిది తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. ధనవంతులతో పాటు, బీదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు.తమ ప్రభుత్వం రైతులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే ఉచిత బస్సు, 500/- రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, గృహ జ్యోతి, రైతులకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలన్నింటిని అమలు చేయడం జరుగుతున్నదని, ఈ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని తెలిపారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తిరుమలగిరి సాగర్ స్పెషలాఫీసర్, ఏపీ డి శారద, మాజీ జెడ్పిటిసి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్ తదితరులు మాట్లాడారు. గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,స్థానిక తహశీల్దార్ తదితరులు ఉన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు తహసిల్దార్ కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన భూమి రెగ్యులరైజేషన్ పైలట్ ప్రాజెక్ట్, ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు ,వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై సమీక్షించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎంఎల్ఏ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,శాసన సభ్యులు చౌకధర దుకాణాన్ని ప్రారంభించి సన్న బియ్యాన్ని పంపిణీచేశారు.





## సన్నం బియ్యం... విప్లవాత్మకం

**పేదల సంక్షేమమే ధ్యేయం**

**వీరన్న పేటలో సన్న బియ్యం పంపిణీ**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రలో నిలిచిపోతు ందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని వీరన్న పేట, కిసాన్ నగర్ (బండ్ల గేరి), చౌకధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో గత ప్రభుత్వం పేదలకు నిత్యవసర సరుకులు కూడా సక్రమంగా పంపిణీ చేయలేదని, చౌక ధర దుకాణాల్లో అన్ని సరుకులు పంపిణీ ఎత్తివేసి కేవలం దొడ్డు బియ్యానికి మాత్రమే పంపిణీ చేశారని ఆయన విమర్శించారు. పదేళ్ల గత ప్రభుత్వ పాలనలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు ప్రజా ప్రభుత్వం మరికొన్ని సరుకులు పేదలకు అందించేలా ప్రయత్నిస్తోంది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఒక విప్లవాత్మక కార్యక్రమంగా నిర్వహిస్తుందని, ఎటువంటి అవకతవకలు జరగకుండా , ప్రజలకు సన్న బియ్యం పంపిణీ ఖచ్చితంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రైతులు సన్న వడ్లు పండించే విధంగా వారిని ఒప్పించి, కోట్ల రూపాయలు వారికి బోనస్ గా అందించి, ఈరోజు పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అలాగే మన పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ హాస్టల్స్ లో , పాఠశాలలో కూడా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం మొత్తం 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం ఉందని, 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించినట్లు ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పేదలకు సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు.ఉగాది నుండి సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా కార్డ్ దారులకు సరఫరా చేస్తామన్న హామీ మేరకు సన్నం బియ్యం పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినట్లు,ఈ రోజు బుధవారం మహబూబ్ నగర్ నియోజకవర్గంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం వీరన్న పేటలో ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్ షాప్ ల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీని చేయడం జరిగిందని,దొడ్డు బియ్యం ను రక రకాలుగా వాడు కోవటం జరిగిందని తెలిపారు. పేదలకు రేషన్ షాపుల ద్వారా పోషక విలువలు గల సన్నం బియ్యం పంపిణీ పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో 506 చౌక ధర దుకాణాల ద్వారా కార్డ్ దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని కుటుంబాలకు, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు.జిల్లాలో ప్రతి మండలం లో ఒక గ్రామంలో 13 వేల కొత్త కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామని అన్నారు.దరఖాస్తు చేసుకున్న వారికి వెరిఫికేషన్ చేసి రేషన్ కార్డు లు మంజూరు చేయడం జరుగుతుందని,కొత్త కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. జిల్లాలో 506 చౌక ధర దుకాణాల ద్వారా కొత్త గా మంజూరు చేసిన వాటిని కలుపుకొని 2 లక్షల 44 వేల 678 మంది కార్డ్ లు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీకి 5228 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు చేసినట్లు తెలిపారు.వీరన్న పేటలో 1000 మంది కార్డ్ దారులకు చౌకధర దుకాణం 19 ద్వారా 168 క్వింటాళ్ల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.సన్న బియ్యం పంపిణీలో తూకంలో గాని,నాణ్యతలో గాని ఎటువంటి ఫిర్యాదు వచ్చినా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## రాజీవ్ యువ పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారు. ఇట్టి విషయం తెలిసిందే కానీ గడువు ముగియడంతో యువత ఆందోళనకు నిరుద్యోగులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగించిందని ఆయన యువతకు తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని యువత నిరుద్యోగులు ప్రతి ఒక్కరు. సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు కొరకు సమర్పించవలసిన పత్రాల కొరకు సబ్సిడీ రాయితీ గురించి ఆయన వివరించారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇబిసి ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు సంవత్సరానికి 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చును రేషన్ కార్డు ఉన్నవారు. ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదు రేషన్ కార్డు లేని వారు. మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలెను దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు ఉండవలెను.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

## - పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**అక్షిత న్యూస్:**

పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోంది తెలంగాణ రాష్ట్రమేనని, ఈ నిర్ణయం చరిత్రాత్మకమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని రామన్నపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథాకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డులలతోపాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యూత్, యువజన నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు






# సన్న బియ్యం పంపిణీ



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

దౌల్తాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే నిరుపేద కుటుంబాలు కూడా సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, పడాల మల్లేశం, సంపత్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గడ్డ పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**




చేర్యాల పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ పెద్దమ్మగడ్డ బాయ్స్ హై స్కూల్ పాఠశాలకు, బుధవారం 1991- 1992 సంవత్సర ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో 27000 వేల విలువగల “ మైక్ సెట్ మరియు డ్రమ్స్‌గజ్జలు “ హెచ్ఎం మరియు ఉపాధ్యాయుల సమక్షంలో విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తాటికొండ పంచాక్షరి, వంగర వేణుగోపాల్, వీరబత్తిని రమేష్, బురగోని తిరుపతి గౌడ్, ఇప్పకాయల భాస్కర్, కాసుల రవి, కొంగరి శ్రీధర్, పుట్టరాజు, దొంతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం

-టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ స్పందన

-మంచి ఆలోచనని టీడబ్ల్యూజేఎఫ్ కు కలెక్టర్ అభినందనలు

-అదనపు కలెక్టర్ శ్రీజాకు జాబితా ఇవ్వాల్సిందిగా సూచన



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఐడీవోసీలో బుధవారం అందజేసిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందించారు. మంచి సూచన చేశారంటూ టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు. అప్లికేషన్ చేసుకుని జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజాకు ఇస్తే ఆమె వాటిని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటారన్నారు. నిరుద్యోగులకు ఉద్దేశించిన పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వటం సముచితమన్నారు. జర్నలిస్టులు పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొని అప్లికేషన్ నంబర్ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు సమర్పిస్తే వారు ఆ వివరాలను అదనపు కలెక్టర్ కు అందజేస్తారన్నారు. రాజీవ్ యువ వికాసంలో ఎక్కువ మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేలా చూస్తామన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి నేతలు సయ్యద్ ఖదీర్ దువ్వా సాగర్ కూరాకుల గోపీ ఆవుల శ్రీనివాస్ వేగినాటి మాధవ్ షేక్ జానీపాష మధుశ్రీ దేవేందర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు అర్షద్ గణేశ్ ఫయాజ్ జాకీర్ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లు డా. పి శ్రీజ పి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రాజీవ్ యువ వికాసం సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్ లైన్ లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని లేదా ఎంపీడీవో కార్యాలయం మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని అన్నారు. అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ లేదా ఆధాయ ధృవీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సర్టిఫికెట్లు వెంటనే 3 రోజులలో జారీ చేసేలా తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.మండల జనాభా గ్రామ జనాభా అనుగుణంగా కేటాయించిన లక్ష్యాల ప్రకారం యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. స్క్రూటినీ యూనిట్ లో స్పెషలిస్ట్ అధికారులను సైతం ఉంచుతామని అన్నారు. సెక్టార్ వారీగా అభ్యర్థులకు అవసరమైన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు.డాక్యుమెంట్ కారణంగా ఎవరికి యూనిట్ ఆపడం జరగదని కలెక్టర్ తెలిపారు. బ్యాంక్ లింకేజీ రుణాలు కూడా తప్పనిసరిగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు అనవసరంగా తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన శిక్షణ అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రేషన్ షాపులో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రేషన్ డీలర్ల ఓనర్ షిప్ రీ-వెరిఫికేషన్ చేస్తామని సరిగ్గా పని చేయని రేషన్ డీలర్లపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. లబ్దిదారులకు ఎవరైనా సన్న బియ్యం కాకుండా నాణ్యత లేని బియ్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి జ్యోతి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎన్ విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్ పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమం రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడికి తెలియజేయడమే కార్యక్రమం యొక్క ఉద్దేశమని రాష్ట్ర పౌరసరఫరాల ,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలంలోని వజినేపల్లి , నెమలిపురి గ్రామంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొనడం జరిగింది. వీరితోపాటు కాంగ్రెస్ మహిళా విభాగ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బోధ లక్ష్మి చక్రారెడ్డి, చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ,వెనుకబడిన కులాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని తెలియజేయడం జరిగింది.



వీరితోపాటు కార్యక్రమంలో గోపిరెడ్డి పుల్లారెడ్డి ,కొండ వీరారెడ్డి , గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,చింతలపాలెం సోషల్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొంగల కార్తిక్ యాదవ్, దొంగల నాగ వేణు,చెన్నకేసి వెంకయ్య ,గుజ్జుల యర్రా రెడ్డి ,చెన్నకేసి రామారావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘునాథపాలెంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం హరియ తండా రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక తీసుకొని పేద ప్రజల ఆకలి తీర్చడానికి పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ కోటేష్ నాయక్ రఘునాథ పాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్న ఎన్నికల మ్యానిఫెస్టోలు లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగింది అని చెప్పేసి తెలియపరిచారు. ఈ పథకం ద్వారా సన్న బియ్యం పొందిన తెలంగాణ పేద ప్రజలందరూ హర్షిస్తున్నారు.



# బహుజన చక్రవర్తి శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న 315 వర్ధంతి లో పాల్గొన్న ప్రముఖులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ ఎక్స్ రోడ్డు వద్ద గల శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్ , కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ ,సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి , గౌడ సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పి.ఎ.సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళు లర్పిస్తున్నాను అని ,ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని పి.ఎ.సి చైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ , సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని గాంధీ కొనియాడారు.

సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని గాంధీ అన్నారు.

సమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000, 12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు. ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుత్రులు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని పి.ఎ.సి చైర్మన్ గాంధీ అన్నారు.

శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# 25వ రేషన్ షాపు రేషన్ కార్డుదారులకు స్వీట్లు పంచి సంతోషం వ్యక్తం చేసిన షేక్ మన్సూర్ అలీ డీలర్ చంద్రకళ.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

బుధవారం నాడు హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 25 వ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ రెండో రోజు కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు రేషన్ కార్డు లబ్ధిదారులతో కలిసి సంతోషంగా పాలాభిషేకం చేశారు. షేక్ మన్సూర్ అలీ 25 రేషన్ షాపు డీలర్ చంద్రకళ రేషన్ షాపు కు వచ్చిన రేషన్ కార్డు లబ్ధిదారులకు స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిన మొట్టమొదటి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లోని తెలంగాణ రాష్ట్రం మాత్రమే అన్నారు. అలాగే సన్నధాన్యం పండించే రైతులకు 500 రూపాయలు బోనస్ అందజేస్తూ రైతులను ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కార్డు రూపంలో కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ద్వారా మంజూరు చేస్తుందని అన్నారు.ఉగాది నూతన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడాని కోసం



పేదల కుటుంబాల్లో సంతోషం చూడడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పౌరసరఫరాల శాఖ నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారు లాంచనంగా వేలాదిమంది సమక్షంలో ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మక ఘట్టం పేదవారి గుండెల్లో శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమంలో దివ్యాంగురాలు పెన్డ్రా వెంకటరమణ, వెంకమ్మ పిట్టల బతుకమ్మ, గృహలక్ష్మి తాటి రమణ శ్రీలత జయ శ్రీ సురేష్ నాగమణి వెంకటేష్ స్వాతి వీరబాబు శ్రీను నరసమ్మ లింగయ్య రాజేష్ రేషన్ పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేలకొండపల్లి అనాసాగరం కట్టుకాసారం గ్రామాలలో బుధవారం ప్రారంభించారు. నేలకొండపల్లిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గోపి ఇన్చార్జి నవీన్ బిజినెస్ మేనేజర్ సందీప్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి

## ఎమ్మెల్యే మందుల సామేల్



**శాలిగౌరారం ఏప్రిల్ 2 అక్షిత న్యూస్ :**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొని వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. బుధవారం శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ రైతలు నాణ్యమైన ధాన్యం ను దళారులకు విక్రయించకుండా మార్కెట్ కు తీసుక వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. చివరి గింజ వరకు రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్టంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్ డి ఓ యానాల అశోక్ రెడ్డి,తహాసీల్దార్ పి. యాదగిరి, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి,శాలిగౌరారం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ నరిగే నర్సింహా, సింగల్ విండో ఛైర్మెన్ తాళ్లూరి మురళి,పి ఏ సి ఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి చీనానాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్,సింగల్ విండో వైస్ ఛైర్మెన్ సీఎం రెడ్డి,మండల వ్యవసాయధికారి సౌమ్య శృతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గైగుళ్ల అవిలయ్య,కుతాటి సోమయ్య,తాందారి సత్తయ్య,పడాల రమేష్, దేవరకొండ జయరాజ్,షేక్ లతీఫ్, బోడ దానయ్య, లక్ష్మినర్సింహా రెడ్డి,రాజుల శ్రీనివాస్, సింగల్ విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట అక్షిత ప్రతిదీ**

పేదవాడి ఆకలి తీర్చే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని ఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోతం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట మండలం కుప్పిరెడ్డిగూడెం,కేటీ అన్నారం, కాసరబాధ,కేసారం,ఇమాంపేట, సూర్యాపేట పట్టణంలో కుడ కుడ,దురాజ్ పల్లి రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పధకంపంపిణిప్రారంభించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ప్రజల హృదయాల్లో నిలిచిపోయి సన్న బియ్యం పధకాన్ని ప్రారంభించిందని దీనివల్ల బడుగు బలహీన గిరిజన మైనార్టీ పేద ప్రజలకు మూడు పూటల కడుపు నింపే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందని త్వరలో 10 లక్షల మందికి రేషన్ కార్డులు అర్వులైన వారికి గృహాలు ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారని దీనివల్ల పేదల అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అన్నబియ్యం వృత్తిదారులు తీసుకొని తమ ఆనంద వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో రకంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. సన్న బియ్యంతో ప్రతి పేద వాడి కళ్ళలో ఆనందం.చూడగలుగుతున్నామని ఇది ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వమని పేదవారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోతి గోపాల్ రెడ్డి, మద్దే బోయిన శ్రీనివాస్, అంజిరెడ్డి,వేములకొండ పద్మ, ఎలిమినేటి అభినయ్, తన్వీర్, చంచెల నిఖిల్ నాయుడు, నర్సింగ్ మహేష్ గౌడ్, గొర్ల గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇస్లాంలో ఇలాంటి సంఘటనలకు తావు లేదు

## –గొల్లగూడెం ఈద్గా ముతవల్లి ఎండి ఇలియాస్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై కొంతమంది నాయకులు చేసిన వ్యాఖ్యలు నిజమైన సెక్యులర్ విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు దేశంలోని మత సామరస్యాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య విలువలను కూడా అవహేళన చేసేలా ఉన్నాయి. మత పరమైన వేడుకల్లో ప్రతి మతానికి చెందిన వ్యక్తులు పాల్గొనడం సహజమే. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా అదే భావనతో ఈద్గాలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.ప్రతి భారత పౌరుడికీ మతపరమైన వేడుకల్లో పాల్గొనే హక్కు ఉంది. ఎవరు ఎక్కడ ఉన్నా మతపరమైన వేడుకల్లో భాగస్వామ్యం కావడం వారి వ్యక్తిగత హక్కు ఇస్లాం మతం కూడా ఇదే చెపుతుంది. ఎవరు ప్రార్థన స్థలాల్లోకి వచ్చినా వారిని గౌరవించాలి ఆహ్వానించాలనే చెపుతుంది. పువ్వాడ అజయ్ కుమార్ ఈద్గాలో పాల్గొనడం ముస్లిం సోదరులతో ఐక్యతను చాటడం ప్రజాస్వామ్య ప్రేరణకు నిదర్శనం. దీపావళి క్రిస్మస్ వంటి పండుగలు ఏ మతానికి చెందినవైనా సమాజంలోని ప్రతి వర్గం వాటిని జరుపుకుంటుంది. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియ చేసుకుంటారు.కానీ దురదృష్టవశాత్తు పవిత్ర రంజాన్ రోజున కొందరు వ్యక్తులు మాజీ మంత్రి అజయ్ కుమార్ పట్ల చేసిన వ్యాఖ్యలను గొల్లగూడ ఈద్గా ముతవల్లి మొహమ్మద్ ఇలియాస్ తీవ్రంగా ఖండించారు.




# యువ వికాసానికి దరఖాస్తుల స్వీకరణ






**మిర్యాలగూడ ఏప్రిల్ 2 అక్షిత ప్రతినిధి :**

రాజీవ్ యువ వికాస్ పథకానికి మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలోనీ హెల్ప్ డెస్క్ లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నది. హెల్ప్ డెస్క్ పని తీరును ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ పరిశీలించారు. దరఖాస్తు దారుల నుండి కావాల్సిన పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అర్హులు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు ఉన్నారు.

# 1.24 లక్షల లబ్ధిదారులకి 2500 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణి.

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

ప్రతి ఒక్కరు రోజు సన్నబియ్యం తినాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ప్రతి ఒక్కరికి 6 కేజీల ఉచితంగా సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 610 రేషన్ దుకాణాలలో రెండు రోజులలో 1.24 లక్షల మంది లబ్ధిదారులకి 2500 మెట్రిక్ టన్నుల పంపిణి చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణం లోని రేషన్ షాప్ నెం :14 ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ లబ్ధిదారులతో బియ్యం నాణ్యత బాగుందా అని అడగగా గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం తినేవిధంగాలేవని ఇప్పుడు ఇస్తున్న సన్నబియ్యం నాణ్యతతోపాటు ప్రతి ఒక్కరు తినేలా చాలా బాగున్నాయని కలెక్టర్ తో సంతోషం గా చెప్పారు. తదుపరి రేషన్ షాప్ లో ఉన్న స్టాక్, బియ్యం నాణ్యత అలాగే ఈ పాస్ మిషన్ లో జరుగుతున్న లావాదేవీలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డి టి నాగలక్ష్మి, రేషన్ డీలర్ అన్నపూర్ణ, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గ్రీన్ హంట్.. హెచ్‌సీయూ భూములపైకి దండెత్తిన బుల్డోజర్లు.

### బుల్డోజర్లు, పోలీసులతో విరుచుకుపడిన కాంగ్రెస్ ప్రభుత్వం

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో హరిత హననం

### బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు- వనపర్తి బద్రీనాథ్ గుప్తా

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

వనపర్తి భద్రినాద్ గుప్తా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బుధవారం రోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆకుపచ్చని అడవి మీదికి బుల్డోజర్లతో విరుచుకుపడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. బీభత్సకాండను కొనసాగిస్తున్నది. ఒకవైపు విద్యార్థుల పిటిషన్ కోర్టులో విచారణకు రాకముందే.. అడవినంతా తుడిచేయాలని తహతహలాడుతున్నది.



50 జేసీబీలు, 500 మంది పోలీసులను పెట్టి రాత్రీ పగలూ తేడా లేకుండా విధ్వంసాన్ని కొనసాగిస్తున్నది అని ఆయన అన్నారు. ఇది కాంగ్రెస్ సర్కారు కారుచిచ్చు! ఇది వర్సిటీపై గొడ్డలి వేటు! కంచె గచ్చిబౌలిలో కంచే చేనుమేస్తే.. కాపాడేదెవరు? అని ఆయన ప్రశ్నించారు. మొన్న లగచర్ల.. నిన్న మూసీ.. ఇప్పుడు హెచ్‌సీయూ! భూములపై రేవంత్ ప్రభుత్వం మొదటినుంచీ దాగుడుమూతలు ఆడుతున్నది అని, నిజాలను దాస్తూ, అబద్ధాలను వండివారుస్తున్నది. యూనివర్సిటీలో చెరువే లేదన్నరు. కానీ కళకళలాడుతున్న చెరువు కనిపిస్తున్నది అని అన్నారు. జంతుజాలం, అరుదైన వృక్షజాతులేవీ లేవన్నరు. కానీ, మందలుగా జింకలు కనిపిస్తున్నయ్. నెమళ్ల అరుపులు వినిపిస్తున్నయ్. 'గ్రీన్ లంగ్స్ ఆఫ్ హైదరాబాద్'ను జేసీబీలు ఛిద్రం చేస్తుంటే.. పశుపక్ష్యాదులు ప్రాణభయంతో చేస్తున్న అరుపులతో పరిసరాలన్నీ దద్దరిల్లుతున్నయ్. విద్యార్థుల ప్రతిఘటన నినాదాలూ ప్రతిధ్వనిస్తున్నయ్ అని ఆయన అన్నారు.

# ప్రాణాంతక రహదారిగా వేములపల్లి

### ఫ్లై ఓవర్ లేదు...సర్వీస్ రోడ్డు లేదు

### ప్రాణాలు పోతున్నా... పట్టింపు లేదు

### సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

ప్రాణాంతక రహదారిగా వేములపల్లి రక్తమొడ్డుతుంది. ఎన్నో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. కాలి నడకన నడుస్తూ రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిందే. దాటితే ఒకే...లేకుంటే ప్రాణం హరించాల్సిందే. వేములపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి బుధవారం మండల తాహసీల్దార్ పుష్పలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్ పల్లి-అద్దంకి రోడ్డు విస్తరణలో భాగంగా హైవే రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేస్తామని చెప్పిన ఆనాటి కాంట్రాక్టర్ నేటి వరకు సర్వీస్ రోడ్డు నిర్మించ లేదన్నారు. హైవే పై వెళ్తున్న బాటసారులతో పాటు ద్విచక్ర వాహనదారులు నిత్యం రోడ్డు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నరన్నారు, హైవే వెంట సర్వీస్ రోడ్డుపై నడవడానికి చోటు లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడుస్తున్నప్పటికీ అవగాహన లేని కొంత మంది డ్రైవర్లు అతివేగంతో అజాగ్రత్తతో వాహనాలను నడుపుకుంటూ ఎంత జాగ్రత్తగా వెళ్తున్న కార్ల డ్రైవర్లు అతివేగంతో వెళ్తూ ద్విచక్ర వాహనదారులకు బాటసారులను ఢీకొంటూ వెళ్లడంతో అనేక మంది ప్రమాదానికి గురై మృతి చెందడంతో మృతుల కుటుంబసభ్యులు వీధిపాలవుతున్నారన్నారు. ఒక్క నెలలోనే మండల కేంద్రమైన వేములపల్లిలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని, మరి కొంతమంది రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే తక్షణమే హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా బాధిత కుటుంబాలతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు స్ఫూర్తిదాయకం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి గోల్కొండ కోట జయించి బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు బావుండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్ లు గౌడ అన్నారు. పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను రామన్నపేట మండల కేంద్రంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద 315 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న గౌడ్ ఉద్యమించిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్న బాటలో బహుజనులు ముందుకెళ్లాలన్నారు. పాపన్న గురించి నేటి తరానికి చెప్పడం తో పాటు కష్ట జీవుల తరఫున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ఆధాని, అంబానీ లాంటి కొద్ది మంది ధనవంతుల చేతుల్లో సంపద పోగు పడుతుందని అందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూర్తిగా వారికి ఊడిగం చేస్తుందన్నారు. పేదల సంఖ్య పెరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ చెప్పిన విధంగా అన్ని రంగాలలో సమానత్వం కోసం పాటుపడాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సర్వాయి పాపన్న , కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కునూరు మల్లేశం మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్ ,గుణగంటి మల్లేశం,గంగపురం వెంకటయ్య ,భూపతి నరసింహ, పల్లె మల్లేశం బావండ్లపల్లి సత్యం, అంతటి మల్లేశం,కొండ శేఖర్, చెరుకు నరసింహ గంగాపురం శంకరయ్య, గోపగోని గోపాల్,బాలగోని సత్తయ్య ,కూనూరు మల్లేష్, చిన్న కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కానిస్టేబుల్ కు పోలీసుల నివాళులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బండి క్రిష్ణా మరణ వార్త తెలుసుకున్న ఎస్సై సంతోష్ తోటి పోలీసు సిబ్బంది పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతిని స్వగ్రామైన వైరా మండలం రెబ్బవరంలో అంత్యక్రియలు నిర్వహించారు.



# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

**గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో**

**చలివేంద్రం ఏర్పాటు**

**ప్రారంభించిన ఎంపిడిఓ, ఎస్ఐ**



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మండల కేంద్రమైన మాడ్గులపల్లిలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అద్దంకి- నార్కెట్ పల్లి రహదారిపై ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తిరుమల స్వామి, ఎస్ఐ కృష్ణయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలం కావడంతో బాట సారులతో పాటు వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహర్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పిటిసి పుల్లెంల సైదులు, మండల పంచాయతీ అధికారి సంగీత, మాడ్గులపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ కాసిం, నాయకులు ఎరుకల వెంకన్న, ఆరూరి నరేష్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కమిషనర్ వి. ప్రశాంతి ని మర్యాద పూర్వకంగా కలసిన కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బుధవారం రోజు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం నందు, నూతన డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన వి.ప్రశాంతి ని, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మర్యాద పూర్వకంగా కలసి, మొక్కను బహుకరించి, అభినందనలు తెలియజేశారు. తన డివిజన్ లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం జి.హెచ్ఎం.సి తరుపున అధికారిని గా చొరవ తీసుకోవాలని ఆయన విన్నవించారు. ప్రజల మౌలిక వసతుల కల్పనలో తప్పకుండా వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ ల సూచనలు పరిగణలలోకి తీసుకుని పనిచేస్తానని ఆమె అన్నారు.

# మానవ అక్రమ రవాణాపై అవగాహన

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మానవ అక్రమ రవాణాపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం, పోలీస్ కళా బృందం, సుబేదారి పోలీసుల ఆధ్వర్యంలో న్యూసైన్స్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్నారులతో ఎలాంటి పనులు చేయించుకోవద్దన్నారు. నవజాత శిశువులను అక్రమంగా దత్తత తీసుకోవడం నేరమని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ న్కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఏ. హెచ్. టి. యూ ఇఇన్స్ స్పెక్టర్ వెంకన్న తో పాటు ఎస్.ఐలు, జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన పది పరీక్షలు

**వేములపల్లి మండలంలో**

**రెండు పరీక్ష కేంద్రాలు**

**252 విద్యార్థులు హాజరు**

**పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు**

**పర్యవేక్షించిన అధికారులు**

**ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోపటిష్ట**

**పోలీసు బందోబస్తు**



**అక్షిత న్యూస్,వేములపల్లి:**

పదవతరగతి పరీక్షల నిర్వహణకు వేములపల్లి మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 252 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాలలో ఏ విధమైన మాల్ ప్రాక్టీస్, జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడ ంతో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో ఏర్పాటు చేసిన 2 పరీక్ష కేంద్రాలలో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకొని ఉరుకులు పరుగులతోఇంటికి తిరిగి వెళ్లారు. పరీక్ష కేంద్రాలవద్ద వేములపల్లి ఎస్ఐ డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి పరీక్షలనిర్వహణ ను స్వయంగా పరిశీలించారు. ఈనెల 7 నుంచి పది పరీక్షల మూల్యాంకనం మొదలుకానుందని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఇప్పటికే పది పరీక్షల జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడానికి విద్యాశాఖ అవసమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అయన తెలిపారు. మండలంలో ప్రశాంత వాతావరణంలో 10 పరీక్షలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిష్టాత్మకంగా... సన్న బియ్యం పంపిణీ





## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 2 అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో అడవిదేవులపల్లి మండల కేంద్రంలో బుధవారం ప్రారంభించి లబ్ధిదారులకు సన్నబియ్యం కిట్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ పాల్గొన్నారు. నూతనగా ఎన్నికైనందున వారికి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు రేషన్ లో ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుగుణంగా లేక బియ్యం తప్పు దారి పట్టించి కొందరు దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ధనం వృథా అవ్వడమే కాక నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందనే ఉద్దేశంతో పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందన్నారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ జవహర్ లాల్ ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డి. స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, సిద్ధూనాయక్, నాగునాయక్, నాయకులు డి.రవితేజ, బ్రదర్స్ పాల్గొన్నారు.

